క్లుప్తంగా

విశాఖ వెళ్లి పింఛన్ అందజేత



వృద్ధుడికి పింఛన్ నగదు అందజేస్తున్న వలంటీర్ ఆదినారాయణ

గుర్ల: మండలంలోని జమ్ము గ్రామానికి చెందిన జమ్ము పాపినాయుడు అనే వృద్ధుడు అనారోగ్యంతో బాధపడుతూ విశాఖపట్నంలోని కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. ఆయనకు ఫిబ్రవరి నెలకు సంబంధించిన పింఛన్ డబ్బులను వలంటీర్ పాటూరి ఆదినారాయణ, ఆ గ్రామ సర్పంచ్ గొర్లె నరసింహమూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకుడు జమ్మురాము ఆదివారం విశాఖపట్నం వెళ్లి అందజేశారు.

108 మందికి కంటి పరీక్షలు



వృద్ధురాలికి నేత్రపరీక్షలు నిర్వహిస్తున్న ఆప్తాలమిక్ దివ్య

వేపాడ: మండలంలోని అంకాజోస్యులపాలెంలో అమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్‌కు చెందిన ఆప్తాలమిక్ పి.దివ్య 108 మందికి కంటి పరీక్షలు చేసి 29 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. అమ్మ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు గొంప వెంకటరావు, సభ్యులు బోజంకి శ్రీను, ఎస్.అర్జున్, శంకర్ ఫౌండేషన్ క్యాంపు కో–ఆర్డినేటర్ పైడిరాజు, అంకాజోస్యులపాలెం యూత్ పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశం

కొత్తవలస: స్థానిక శ్రీలలిత కన్వెన్షన్ హాల్‌లో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి అతిథులుగా పార్టీ రీజనల్ కో–ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, జిల్లా మంత్రి బొత్స సత్యనారాయణ, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ ఎం.వి. సత్యనారాయణ హాజరవుతారని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, ఎంపీపీలు,జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, నామినేటెడ్ పదవుల్లో ఉన్న వారంతా హాజరు కావాలని కోరారు. పార్టీ సమావేశం అనంతరం కొత్తవలస మండలంలోని సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల సమావేశం ఉంటుందని పేర్కొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



నిత్యావసర సరుకులు అందుకున్న వృద్ధులతో ఫర్ ది పీపుల్ ట్రస్టు ప్రతినిధులు, అతిథులు

కొత్తవలస రూరల్: తుమ్మికాపల్లి గ్రామంలో ఫర్ ది పీపుల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 35 మంది నిరుపేద వృద్ధులకు 12 రకాల నిత్యావసర సరుకులు ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమానికి అతిథులుగా హాజరైన రైల్వే విశ్రాంత ఉద్యోగులు రమణ, గొకాడ శ్రీను మాట్లాడుతూ గ్రామాల్లో నిరుపేద వృద్ధులను గుర్తించి ప్రతి నెలా వారికి ఫర్ ది పీపుల్ ట్రస్టు నిత్యావసర సరుకులు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ హరి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ గంగరాజు

గజపతినగరం: ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించే వారిపై చర్యలు తప్పవని ఎస్‌ఐ గంగరాజు హెచ్చరించారు. మండల కేంద్రంలోని బైరిపురం జంక్షన్ వద్ద ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని, డ్రైవర్ పక్క సీటులో ప్రయాణికులను కూర్చో పెట్టుకోకూడదని సూచించారు. లైసెన్స్ లేకపోయినా, మద్యం తాగి ఆటోనడిపినా కేసులు తప్పవన్నారు. ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలని చెప్పారు.

వాహన తనిఖీలు

దత్తిరాజేరు: మండలంలోని పెదమానాపురంలో ఎస్‌ఐ బి.భాగ్యం ఆదివారం వాహన తనిఖీలు నిర్వహించారు.వాహనాలకు సంబంధించిన పత్రాలు, వాహన చోదకుల లైసెన్స్‌లను పరిశీలించారు. ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేకుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే యజమానులపై కేసులు నమోదు చేస్తామని, లైసెన్స్ లేనివారు వాహనం నడపరాదని అన్నారు.

పెత్తందారుల కుట్రలను తిప్పికొడదాం



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, వేదికపై ఎమ్మెల్యే కడుబండి, ఎమ్మెల్సీ రఘురాజు,తదితరులు

- పేదల సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం
- పేదలకు మేలు చేస్తుంటే ఓర్వలేకపోతున్న ప్రతిపక్షాలు
- గృహసారథులు, సచివాలయ కన్వీనర్ల సమావేశంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

వేపాడ: పేదప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అధ్యక్షత న మండల గృహసారథులు, సచివాలయ కన్వీనర్ల సమావేశం ఆదివారం నిర్వహించారు. జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ సీఎం జగన్ పేదలకు మేలు చేస్తుంటే ఓర్వలేక టీడీపీ,ఎల్లోమీడియా పెత్తందారులు కూటమిగా తయారై సీఎంపై, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై నిత్యం దుష్ప్రచారం చేస్తున్నారని, వారి కుట్రలను తిప్పికొట్టాలని గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులకు పిలుపు నిచ్చారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తన మూడున్నరేళ్ల పాలనలోనే అమలు చేసిన జగనన్నను మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ మరింత



హాజరైన గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు

బలోపేతమయ్యేలా సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పలు దినపత్రికలు, మీడియా చానళ్లు, ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను, అబద్ధాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ పథకాలు అందిస్తుండడం వల్ల నిర్భయంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన మేలును చెప్పుకునే ధైర్యాన్ని, భరోసాను సీఎం జగన్ మనకు కల్పించారన్నారు. ఇంటింటికీ వెళ్లి చేస్తున్న సంక్షేమం, అభివృద్ధితో పాటు టీడీపీ, ఎల్లోమీడియా కుట్రలను ప్రజలకు వివరించాలని సూచించారు. జగనన్న విదేశీ విద్య పథకం ద్వారా రాజాం నియోజకవర్గం వంగర మండలం సంగం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు కుమారైకు విదేశీ విద్యకు ప్రభుత్వం రూ.18 లక్షలు అందించిందని ఇదే జగనన్న పారదర్శక పాలకకు నిదర్శనమని అన్నారు. 2019 ఏప్రిల్ 11 నాటికి మహిళా సంఘాలకు ఎంత రుణం ఉంటే అంతమొత్తాన్ని నాలుగువిడతల్లో ఇస్తామని జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని, ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా డ్వాక్రా సంఘాల్లోని అక్కచెల్లెమ్మలకు రెండు విడతలు అందజేశామని, మూడో విడతగా రూ.6,700 కోట్లు జమచేయనున్నట్లు చెప్పారు.

'సైన్యంలా పనిచేద్దాం'

ఎమ్మెల్సీ రఘురాజు, డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు మాట్లాడుతూ అవినీతి రహిత పాలన అందిస్తున్న సీఎం జగనన్న కోసం గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అంతా సైన్యంలా పని చేద్దామని అన్నారు. నియోజకవర్గ పార్టీ పరిశీలకులు తైనాల విజయకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు కుట్రలు, కుయుక్తులు పన్నుతున్నాయని, ప్రతిపక్షాల తీరును ఎక్కడికక్కడ ఎండగట్టాలని సూచించారు. మండల జేఎస్‌సీ కన్వీనర్‌గా బోజంకి శ్రీనును నియమించారు. అనంతరం గృహసారథులకు కిట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ముమ్మలూరి జగ్గుబాబు, ఏఎంసీ చైర్‌పర్సన్ ఎం.కస్తూరీ, నెడ్‌క్యాప్ డైరెక్టర్ పద్మావతి, వైస్ ఎంపీపీ దాయిరి ముత్యాలమ్మ, పార్టీ సీనియర్ నాయకులు పులిరాజు, జామి మండలం నాయకులు రవి, సంజీవి తదితరులు పాల్గొన్నారు.

పేదింటికి పెద్ద దిక్కుగా సీఎం జగన్

నవరత్న పథకాలను అమలు చేస్తూ రాష్ట్రంలో ప్రతి పేదింటికీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెద్దదిక్కుగా నిలిచారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో ఇప్పటివరకు 40 వేల కుటుంబాలను కలిశామని, పథకాలన్నీ పారదర్శకంగా అందుతున్నాయని ప్రజలంతా చెబుతున్నారని, ఈ ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థతో ప్రజలకు అవినీతి రహిత పాలన అందుతోందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో అమలు చేసిన అరకొర పథకాలను సైతం జన్మభూమి కమిటీలు ప్రజల నుంచి లంచాలు తీసుకొని మంజూరు చేసే వారని గుర్తు చేశారు. విద్య, వైద్య, ఇతర రంగాల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, పేదలందరికీ ఇళ్లు, ఇతర పథకాలను ప్రజలకు వివరించి క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి అంతా కృషి చేయాలని కోరారు.

ఘనంగా రామాలయ ప్రతిష్ట



స్వామి వారిని దర్శించుకుంటున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

గుర్ల: మండలంలోని పెనుబర్తిలో రామాలయ ప్రతిష్ట ఉత్సవాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేదపండితులు గ్రామ పెద్దలు, ప్రజలతో ప్రత్యేక పూజలు, హోమాలు చేయించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. సీతారాములను జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారునాయుడు దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, సర్పంచ్ తుమ్మగంటి మాధవి, వైస్ ఎంపీపీ అంబల్ల లక్ష్మి , పరమేష్, చిన్నారావు, సన్యాసినాయుడు, అప్పలనాయుడు, అచ్యుతరావు తదితరులు ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

మహిళల కుట్టు శిక్షణకు సర్వం సిద్ధం



శిక్షణకు సిద్ధం చేసిన కుట్టు మిషన్లు

- 90 రోజుల శిక్షణకు 30 మంది ఎంపిక

చీపురుపల్లి: మహిళలు తమ స్వశక్తితో ఆర్థికాభివృద్ధి సాధించేందుకు అవసరమైన అన్ని చర్యలను ప్రభుత్వం చేపడుతోంది. అర్హత, ఉపాధి కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఆసక్తి ఉన్న మహిళలకు వారి నివాసప్రాంతాల్లోనే ఉపాధి లభించేలా ప్రభు త్వం వివిధ రకాల అవకాశాలను కల్పిస్తోంది. అందు లో భాగంగానే మహిళలకు కుట్టులో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు ప్రారంభించింది. జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు శిక్షణ శిబి రాన్ని నియోజకవర్గ కేంద్రం చీపురుపల్లిలో త్వరలో ప్రారంభించనున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని డ్వాక్రా భవనంలో ఇప్పటికే వెలుగు అధికారులు ఆధునిక కుట్టు మిషన్లు సిద్ధం చేస్తున్నారు. శిక్షణ కేంద్రంలో ఒక్కో బ్యాచ్‌లో 30 మంది మహిళలకు 90 రోజుల పాటు శిక్షణ ఇవ్వ నున్నారు. రోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు శిక్షణ ఉంటుంది. మధ్యాహ్నం భోజన వసతి కూడా కల్పించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే మొదటి బ్యాచ్‌లో 30 మందిని ఎంపిక చేయగా రెండో బ్యాచ్‌కు సంబంధించి త్వరలో నోటిఫికేషన్ ఇవ్వనున్నారు.

ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి



విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న రమణ

చీపురుపల్లి: ప్రతీ విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధనకు నిరంతరం కృషి చేయాలని ఆశయ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రెడ్డి రమణ అన్నారు. పట్టణంలోని బీసీ సమీకృత బాలుర వసతిగృహంలో విద్యార్థులకు జీవిత లక్ష్యాలపై ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి చక్కగా చదువుకోవాలని, లక్ష్యసాధనకు సమయపాలన, పట్టుదల అవసరమని అన్నారు. టీవీ, మొబైల్ ఫోన్‌లతో,సినిమాలు చూస్తూ కాలక్షేపం చేయడం వల్ల కలిగి నష్టాలను వివరించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. నిరంతరం పుస్తక పఠనం చేయడం వల్ల మేథోశక్తి పెరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పుస్తకాలు పంపిణీ చేశారు.

అలరించిన వీణా మహోత్సవం



వీణామహోత్సవంలో కళాకారులు

విజయనగరం టౌన్: ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్, నాదవర్ధిని సంగీతాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం స్థానిక జ్ఞానసరస్వతీ ఆలయంలో నిర్వహించిన వీణా మహోత్సవం ఆద్యంతం ఆహూతులను అలరించింది. ప్రముఖ వీణా విద్వాంసురాలు సీహెచ్.బాలసరస్వతి పర్యవేక్షణలో వీణాగోష్టి నిర్వహించారు. సంగీత కళాశాల మాజీ ప్రిన్సిపాల్ అనురాధా పరశురాం, రోజారాణి, సంధ్యారూప, మంగతాయారు, విష్ణుప్రియ, నోరి గాయత్రి, జానకి, రాజులు గోష్టిలో పాల్గొన్నారు. అనంతరం విశాఖకు చెందిన డాక్టర్ నిష్ఠల కృష్ణవేణికి నిర్వాహకులు వీణా నాదవర్ధిని అనే బిరుదుతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె కచేరీ నిర్వహించారు. ప్రముఖ మృదంగ విద్వాంసులు డాక్టర్ మండపాక రవి, మహేశ్వరరావు సహకారం అందించారు. అధిక సంఖ్యలో సంగీతాభిమానులు, భక్తులు పాల్గొన్నారు.

8న జాబ్‌మేళా

గజపతినగరం: సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్ ఉద్యోగాలకు ఎస్పీ ఎం.దీపికా పాటిల్ ఆదేశాలతో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో జి.ఎం.ఆర్, జి.వి.కె కంపెనీల సౌజన్యంతో ఈనెల 8న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు సీఐ ఎల్.అప్పలనాయుడు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సెక్యూరిటీ గార్డు ఉద్యోగానికి 160 నుంచి 167 సెంటీమీటర్లు, హౌస్ కీపింగ్ ఉద్యోగానికి 160 సెంటీమీటర్ల ఎత్తు కలిగి ,10వ తరగతి పాస్/ ఫెయిల్ పురుషులు అర్హులని చెప్పారు. అభ్యర్థుల వయస్సు 18 నుంచి 40 ఏళ్ల లోపు ఉండాలని తెలిపారు. సెక్యూరిటీ గార్డు ఉద్యోగాలకు ఎంపికైన వారికి నెలకు రూ.12 వేల నుంచి రూ.16 వేల వేతనం, పీఎఫ్, ఈఎస్‌ఐ, హౌస్ కీపింగ్ ఉద్యోగులకు రూ.10 వేల వేతనం, పీఎఫ్, ఈఎస్‌ఐ సదుపాయం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు 8వ తేదీన ఉదయం 10 గంటలకు 10వ తరగతి పాస్ లేదా ఫెయిల్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు జెరాక్స్ తీసుకుని గజపతినగరం పోలీస్ స్టేషన్ వద్ద హాజరు కావాలని సూచించారు. ఎస్‌ఐ గంగరాజు పాల్గొన్నారు.

మోడల్ పాలిసెట్‌కు విశేష స్పందన

గజపతినగరం రూరల్: మరుపల్లి గ్రామంలోని బాలాజీ పాలిటెక్నిక్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన మోడల్ పాలిసెట్‌కు విశేష స్పందన లభించింది. పరీక్షకు వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 1200 మంది విద్యార్థులు హాజరయ్యారని కళాశాల కరస్పాండెంట్ చంద్రశేఖర్ తెలిపారు. పరీక్ష అనంతరం సైకాలజిస్టు మాకేన సతీష్ విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. లక్ష్యాలను నిర్దేశించుకోవడం, వాటిని సాధించడం ఎలా అనే విషయాలను విద్యార్థులకు వివరించారు. మోడల్ పాలిసెట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి మూడు స్థానాల్లో నిలచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కళాశాల వైస్ చైర్మన్ రెడ్డి పావని తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల వేలం రేపు

జామి: మద్యం, సారా కేసుల్లో ఎస్ఈబీ పోలీసులు సీజ్ చేసిన నాలుగు ద్విచక్ర వాహనాలకు ఈనెల 7న వేలం నిర్వహించనున్నట్లు ఎస్‌ఐ వీరబాబు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో నిర్వహించనున్న వేలంలో ఆసక్తిగల వారు పాల్గొనవచ్చని సూచించారు.

కొత్తవలసలో రెండు బైకులకు...

కొత్తవలస: మద్యం కేసుల్లో సీజ్‌చేసిన రెండు ద్విచక్ర వాహనాలకు స్థానిక స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో(ఎస్ఈబీ) స్టేషన్ వద్ద ఈనెల 7న వేలం వేయనున్నట్లు ఎస్‌ఐ నరేంద్ర ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు వేలం పాటలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

విశ్వనాథ్‌కు ఘన నివాళి

విజయనగరం అర్బన్: కళాతపస్వి, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత కె.విశ్వనాథ్ సంతాప సభ ఆదివారం స్థానిక సీతం ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని పలు కళా సాహితీ సాంస్కృతిక సమాఖ్య ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ, ఆయన మరణం తెలుగు సినిమా రంగానికి తీరని లోటన్నారు. కార్యక్రమంలో కళాశా ల డైరెక్టర్ డాక్టర్ ఎం.శశిభూషణరావు, విజయభా వన సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఎ.గోపాలరావు, ఆత్రేయ స్మారక కళాపీఠం వ్యవస్థాపకుడు ఉసిరికల చంద్రశేఖర్, ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకుడు సముద్రాల గురుప్రసాద్, సత్య విద్యాసంస్థల కళాశాల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించండి



'మానమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమం కిట్లను గృహసారథులకు పంపిణీ చేస్తున్న ఎంపీ బెల్లాన

- ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

చీపురుపల్లి: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాల్సిన బాధ్యత గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు తీసుకోవాలని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధి సచివాలయాల గృహసారథులకు 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమానికి సంబంధించిన కిట్లను ఎంపీ పట్టణంలోని తన నివాసంలో ఆదివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ మరింత బలోపేతానికి పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియమించిన సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు బాధ్యతగా వ్యవహరించాలని చెప్పారు. సీఎం జగన్ సందేశాన్ని గృహసారథులు తమపరిధిలోని 50 ఇళ్లకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు బెల్లాన వంశీకృష్ణ, ఇప్పిలి గోవింద, సువ్వాడ అప్పలనాయుడు, మంగళగిరి శ్రీను, ముల్లు పైడిరాజు, అప్పికొండ ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ వ్యవస్థలో మార్పు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

- గృహసారథుల సమావేశంలో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

జామి: ప్రజాసమస్యలను తెలుసుకునేందుకు 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యేలను ఇంటింటికీ పంపిస్తూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి రాజకీయ వ్యవస్థలో మార్పు తీసుకువచ్చారని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. గజపతినగరం నియోజకవర్గం పరిధిలో ఉన్న మండలంలోని గ్రామాలకు చెందిన గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో భీమసింగి గ్రామంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో అనేక ప్రభుత్వాలను చూశామని, ఎమ్మెల్యేలు ఇంటింటికీ వెళ్లేవారు కాదని, దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లోని ప్రతి ఇంటికీ వెళ్లిన సందర్భం లేదని అన్నారు. మన రాష్ట్రంలో ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు సీఎం జగన్ ఆదేశాలతో ఇంటింటికీ వెళ్లి ప్రజాసమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నారని చెప్పారు. 2014 ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి టీడీపీ అధికారంలోకి వచ్చిందని, తర్వాత ఏ ఒక్క హామీనీ అమలు చేయకుండా ప్రజలను చంద్రబాబునాయుడు వంచించా రని గుర్తు చేశారు. టీడీపీ హయాంలో దోచుకో దాచుకో అన్న చందంగా పాలన సాగిందని, జన్మభూమి కమిటీలకు లంచాలు ఇవ్వనిదే పథకాలు మంజూర య్యేవి కాదని అన్నారు. 2019 ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల్లో సీఎం జగన్ తన మూడున్నరేళ్ల పాలనలోనే 98 శాతం అమలు చేశారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి కలిగిన లబ్ధిని, చేపట్టిన అభివృద్ధిని గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు తమ పరిధిలోని కుటుంబాలకు వివరించాలని సూచించారు. ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. జెడ్పీటీసీ గొర్లె సరయు, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ గొర్లె రవికుమార్, డీసీసీబీ డైరెక్టర్ పాండ్రంకి సంజీవి, పార్టీ సీనియర్ నాయకులు ఎం.ఎల్.ఎన్.రాజు, నారాయణమూర్తి, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ చలుమూరి సత్యారావు, జేసీఎస్ కన్వీనర్ శీరెడ్డి చందునాయుడు, వైస్ ఎంపీపీ ఎన్నింటి విజయలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ గుడివాడ రాజేశ్వరరావు, స్థానిక సర్పంచ్ జె.లక్ష్మి, పలువురు సర్పంచ్‌లు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన పూజల్లో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

కొత్తవలస రూరల్: మండలంలోని ముసిరాం గ్రామంలో గ్రామదేవత పైడితల్లి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి గ్రామపెద్దల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస రావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ఆలయ నిర్మాణాలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను పెంచుతాయని అన్నారు. అలాగే తుమ్మికాపల్లిలో నూతనంగా నిర్మించిన నూకాంబిక అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, కొత్తవలస మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ ఎర్రయ్యరామస్వామి, స్థానిక నాయకులు సీహెచ్.పైడినాయుడు, దమ్ము రమణ, విరోతి కొండలరావు, పి.ఎస్.ఎన్.పాత్రుడు పాల్గొన్నారు.

క్రీడాభివృద్ధికి సహకారం



డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామికి కృతజ్ఞతలు తెలుపుతున్న యువత

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: క్రీడాభివృద్ధికి సహకరించడంతో పాటు యువతకు కావాల్సిన క్రీడావసతులు ఏర్పా టు చేసేందుకు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తానని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. రిటైర్డ్ ఆర్మీ జవాన్ దాసరి రామారావు నేతృత్వంలో రాజీవ్ స్టేడియంలో ఉచితంగా దేహదారుఢ్య శిక్షణ పొందిన 75 మంది యువతలో 74 మంది రైల్వే ఉద్యోగ ప్రవేశ పరీక్షలు అర్హత సాధించారు. వీరంతా డిప్యూటీ స్పీకర్ కోలగట్లను ఆదివా రం కలిసి తమకు అన్ని విధాల సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూ టీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య, క్రీడారంగానికి ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే నగరంలోని స్టేడియంలను మరింత అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. యువతకు దేహదారుఢ్యంలో ఉచితంగా శిక్షణ ఇస్తున్న దాసరి రామారావు అభినందనీయుడని కొనియాడారు.